SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 174 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 04-10-2026

శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై
పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి




- నలుగురి మృతి అత్యంత విషాదకరం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి
- తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అమరావతి: తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మిగతా 2లో

- ఆ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలి..
- శ్రీసిటీలో ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి
- ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- జయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు
- పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు.
- ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు
- పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు

ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై
సీఎం స్పెషల్ ఫోకస్

అంబేద్కర్ కళావేదికలో పాన్ ఐఐటీ సమ్మిట్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు. మిగతా 2లో

భారత మహిళా హాకీ జట్టుకు
వైఎస్ జగన్ అభినందనలు



- శ్రీసిటీలో జరిగిన ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

- ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు
- రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు.



మాస్కో: రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. మిగతా 2లో

దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

- దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు.
- దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం.



దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి మిగతా 2లో

చంద్రబాబుకు ఇప్పుడు యంగ్
హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది



- విజయవాడలో 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని ఉద్ఘాటన
- చంద్రబాబు అనుభవానికి యువ ఎమ్మెల్యేల బృందం తోడైందని వెల్లడి

ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అనే బలమైన సాఫ్ట్‌వేర్‌కు, యువతతో నిండిన చురుకైన హార్డ్‌వేర్ టీమ్ ఇప్పుడు అండగా నిలిచిందని, ఈ అరుదైన కలయికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026'లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, మిగతా 2లో

- ★ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ★మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి
- ★సైబర్ క్రైమ్‌కు 1930, వైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన
- ★డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది.
- ★పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- ★ హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.
- ★ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.
- ★ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు
ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి



డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మిగతా 2లో

కాంగ్రెస్, బీఆర్ఎస్
మధ్య 'అవినీతి' ఒప్పందం




- రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు.

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి మిగతా 2లో

స్థానికానికి లీగల్ సెల్
పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను వినియోగించుకోవాలి

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.
- గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మిగతా 2లో

రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది



రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు

నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకుండు : హరీష్ రావు ఆసక్తికర ట్వీట్

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

స్థానిక ఎన్నికలపై జనసేన స్పీడప్..
త్వరలో కొత్త కమిటీల ప్రకటన

శ్రీసిటీ బాయిలర్ పేలుడు.. సేఫ్టీ ఆడిట్‌కు పవన్ కల్యాణ్ ఆదేశాలు

- పార్టీ బలం తెలుసుకున్నాకే అడుగులు
- సంస్థాగత నిర్మాణంపై నిర్ణయం
- జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలసన్నాహాలు, మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com

ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ విషయాన్ని ప్రస్తావిస్తుంటారని తెలిపారు. గురువారం జరిగిన వాల్డాయ్ ఇంటర్నేషనల్ డిస్కషన్ క్లబ్ వార్షిక సమావేశంలో పుతిన్ మాట్లాడారు. “యుద్ధాలను ముగించడంపై ప్రధానమంత్రి మోదీ వైఖరి విషయానికి వస్తే.. మా ఇద్దరి మధ్య చాలా మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ఆయన నిరంతరం ప్రస్తావిస్తూ ఉంటారు. రష్యా--ఉక్రెయిన్ ఘర్షణ గురించి ప్రశ్నలు అడిగే ప్రపంచ నాయకుల్లో మోదీ ఒకరని నేను చెప్పగలను. మేము జరిపే ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ అంశాలను ప్రస్తావిస్తారు. ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తారు. పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో మోదీ వద్ద చాలా మంచి ఆలోచనలు ఉన్నాయి”అని పుతిన్ స్పష్టంచేశారు. అలాగే బుధవారం ఓ సదస్సులో పుతిన్ ప్రసంగించారు. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. భారతదేశం తన విస్తృతి, వైవిధ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తోందని అన్నారు. “ఈ విషయం చాలా తక్కువ మందికి తెలుసు. 150 కోట్ల మంది జనాభాలో 60 కోట్ల మంది భారతీయులు తమ మాతృభాష అయిన హిందీని మాట్లాడతారు. మిగిలిన వారు తమ మాతృ భాషలను మాట్లాడతారు. అయినప్పటికీ వారందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని మోదీ నాకు చెప్పారు. ఇది నిజంగా అద్భుతం, ప్రశంసనీయం. వైవిధ్యం, ఐక్యత ఎలా కలిసి ఉండగలవో చెప్పడానికి భారతీయ సంస్కృతిలో ఒక ప్రత్యేకత ఉంది. అది కచ్చితంగా ఒక ఉదాహరణగా నిలుస్తుంది. నిజంగానే మనం నేర్చుకోవాల్సిన విషయం”అని కొనియాడారు.

దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ ‘సత్యాగ్రహ’

ముగిసిన మరుసటి రోజే, ఆయన అహింసాత్మక పోరాట సిద్ధాంతం స్ఫూర్తితో రూపొందించిన ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రధాన లక్ష్యం

దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఒకే తరహా సమస్యలపై వేర్వేరు ప్రదేశాల్లో పోరాడుతున్న వ్యక్తులు, సంఘాలు ఒకరినొకరు గుర్తించి మద్దతు తెలుపుకోవడానికి ఇది సహాయపడుతుంది.‘దేశంలో సత్యం, న్యాయం అణచివేతకు గురవుతున్న ప్రతి చోటా ప్రజలకు అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుడిగా నా బాధ్యత’ అని రాహుల్ గాంధీ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. వీధిపోరాటాల నుంచి పార్లమెంట్ వరకు, అలాగే లేఖల ద్వారా బాధితులకు మద్దతుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీని మార్చడమే తమ ఉమ్మడి లక్ష్యమని అన్నారు.“ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు ఒక యంగ్ హార్డ్‌వేర్ టీమ్ అండగా ఉంది. మా శాసనసభ్యుల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారే. 25 మంది మంత్రులలో 17 మంది తొలిసారి మంత్రులయ్యారు. అనుభవజ్ఞమైన సాఫ్ట్‌వేర్‌కు, ఈ యువ, డైనమిక్ హార్డ్‌వేర్ కలయికే నేటి ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలన్నదే మా స్పష్టమైన విజన్” అని లోకేశ్ వివరించారు. 5 లక్షల మందికి పైగా ఐటీ గ్రాడ్యుయేట్లను కలిపే పాన్ ఐటీ సదస్సు ఏపీలో జరగడం ఆనందంగా ఉందన్నారు.అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్‌కు ఒక దశాబ్దం చాలని, ఆ స్వర్ణ దశాబ్దం మనదే కావాలని ఆకాంక్షించిన లోకేశ్, దీనికి తమ ప్రభుత్వం ‘3ఎ’ మంత్రాన్ని అనుసరిస్తోందని తెలిపారు. “మొదటిది స్పీడ్ (వేగం), రెండోది సర్వీస్ (సేవ), మూడోది స్టెబిలిటీ (స్థిరత్వం). ప్రజలు మాకు ఇచ్చింది ఐదేళ్ల సమయం. ఈ సమయంలోనే ఫలితాలు చూపించాలి. కేవలం ఎంఓయూలు కుదుర్చుకుని వాటిని మర్చిపోయే రకం మాది కాదు. ప్రాజెక్టులకు వాస్తవ రూపమిచ్చి ఉద్యోగాలు సృష్టించాలన్న తపన మాది. పరిశ్రమదారులను మేము ‘జాతి నిర్మాణకర్తలు’గా భావిస్తున్నాం. వారితో కలిసి పనిచేస్తూ, ప్రపంచ స్థాయి పాలన అందించడమే మా సేవా దృక్పథం. ఇక మూడోది స్థిరత్వం. మా పాలసీలు కాలపరీక్షను, రాజకీయ మార్పులను తట్టుకుని నిలబడేలా ఉంటాయి” అని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా, గత కేసులన్నింటినీ ఌ× ద్వారా విశ్లేషించి, న్యాయపరమైన చిక్కులు రాకుండా 16,000 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చేపట్టామని గుర్తుచేశారు.కేవలం కాగితాలపై హామీలు కాకుండా, వాస్తవంగా అమలవుతున్న ప్రాజెక్టుల గురించి లోకేశ్ సవివరంగా మాట్లాడారు. “ఏపీలో నమో అంటే నాయుడు జీ, మోదీజీ జోడీ. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే పనులు వేగంగా జరుగుతున్నాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ‘అవినీతి’ ఒప్పందం

సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పి అరెస్టులు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ.. నేటికీ ఒక్క కేసులోనూ అరెస్టు చేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద జీవో 317ను బీజేపీతో పాటు ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకించారని, దానికి ప్రత్యామ్నాయంగా తెచ్చిన జీవో 190ని సైతం సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు. జీవో 190 పరిధిలో దాదాపు 4,000 మందికి బదిలీలు/డిప్యుటేషన్లు రావాల్సి ఉండగా, 100 నుంచి 200 మందికి మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. దీనిపై గాంధీభవన్ ఎదుట ఆందోళన చేపట్టిన ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే ‘రైతు భరోసా’ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం సందర్భంగా బీజేపీ స్టేట్ సినిమా సెల్ కో-కన్వీనర్ వైభవ్ సూర్య ఆధ్వర్యంలో టీవీ నటులు స్వర్ణలత, లక్ష్మణ్, సీనియర్ కెమెరామెన్లు సురేష్, మహేష్ బీజేపీలో చేరారు.తెలంగాణలో అధికార కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే ‘క్విడ్ ప్రో కో’ నడుస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. మొన్న సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ మంత్రులు, కుటుంబీకుల ఆస్తులపై ఆరోపణలు చేస్తే దానికి ప్రతిగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అవినీతిపై ఆరోపణలు చేసుకుంటున్నారే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు.

శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి

మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అత్యుత్తమ వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిర్లక్ష్యం లేదా భద్రతా ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. దర్యాప్తు నివేదికను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు.అలాగే శ్రీసిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో బాయిలర్లు, ఇతర ప్రమాదకర పరికరాల భద్రతా ప్రమాణాలపై తక్షణ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడకుండా, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి పరిశ్రమలో భద్రతా ఆడిట్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలవాలని కోరారువ్యవసాయ రంగా న్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేస్తూ.. యువతలో వ్యవసాయ నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా మదనపల్లెలో ఐఎస్ఏ ఏర్పాటవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జీహెచ్‌హెచ్, ఐఏ?సఏ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో దేశంలోనే తొలిసారిగా ఐఎస్‌బీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు గాంధీ జయంతి రోజున రాయలసీమలో ఐఎస్ఏకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాయలసీమను దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకమైన ‘పవర్ హౌస్ ఆఫ్ ఇండియా’గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. ఇటీవల ప్రధాని ‘మన్ కీ బాత్’లో రాయలసీమకు చెందిన యువ రైతు వాసుదేవరెడ్డి గురించి ప్రస్తావించారని గుర్తుచేశారు.

భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు

శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు శ్రీ వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, తగిన సహాయం అందించాలని శ్రీ వైయస్ జగన్ కోరారు.భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించటంపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణమని ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన భారత మహిళా హాకీ జట్టుకు అభినందనలు. డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను 1--0తో ఓడించి.. 44 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణం. ఆద్యంతం అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించిన భారత జట్టు.. ముఖ్యంగా డిఫెన్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచింది. కీలక సమయంలో కెప్టెన్ సవితా పునియా పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకోవడం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ విజయంతో 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు భారత్ నేరుగా అర్హత సాధించడం మరింత ఆనందదాయకం. దేశం గర్వించేలా చేసిన భారత క్రీడాకారిణులందరికీ అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను’ అని పోస్టు చేశారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. “క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు” అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో ఈరోజు (శనివారం) వీజఎ=ఇలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు.

ఆస్పత్రులనూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఇవాళ సీఎంవో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన.. ఆస్పత్రుల నిర్మాణాలు, సిబ్బంది నియామకాలు, సీజనల్ వ్యాధుల కట్టడి, రాబోయే గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఆస్పత్రుల పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణాలను కూడా నిర్ణీత గడువులోగా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రులు పూర్తయ్యేలోపే అక్కడ అవసరమైన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియను ముందస్తుగా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రులకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల (వీవఎఅఝశ్రీ జునబఅజూఎవత్) కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఇక జిల్లాల్లో కలెక్టర్లు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విధిగా పర్యటించాలని తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై సీఎం స్పెషల్ ఫోకస్

పాన్ ఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు.ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు. ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు.పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్‌ను కూడా సందర్శించారు. నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎంకు సదరు సంస్థ ప్రతినిధులు వివరించారు. స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమల్లో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ చిన్నారులు ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు. చిన్నారులతో కలిసి సీఎం చంద్రబాబు గ్రూప్ ఫొటో దిగారు.తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాయిలర్ పేలిన సమయంలో ఘటనా స్థలంలోనే ఇద్దరు చనిపోయారని, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స కొనసాగుతోందని వివరించారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు.సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్ పై సంతకం చేసిన సీఎం వివిధ స్టార్టప్ లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను పరిశీలించిన ముఖ్యమంత్రి.పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు.సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు.ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం.ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు.నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎం వివరించిన సదరు సంస్థ ప్రతినిధులు.స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమలులో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను సీఎంకు వివరిస్తూ ప్రజెంట్ చేసిన చిన్నారులు. చిన్నారులను అభినందించిన ముఖ్యమంత్రి.. చిన్నారులతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన సీఎం చంద్రబాబు.స్వచ్ఛాంధ్ర సాధన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతోనే అది ఉద్యమంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రత నుంచి ఇల్లు, పాఠశాల, కార్యాలయం, గ్రామం, పట్టణం వరకు ప్రతి స్థాయిలో మార్పు రావాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టేషన్లు, రైతు బజార్లు, పరిశ్రమలు, స్వచ్ఛతపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను స్వచ్ఛ అవార్డులతో సత్కరిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి, పాఠశాలకు, గ్రామ పంచాయతీకి, మున్సిపాలిటీకి స్వచ్ఛత ఆధారంగా ర్యాంకులు ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే విధానాన్ని అవలంభించాలన్నారు.రాష్ట్రంలో ఇంకా సుమారు 8లక్షల టన్నుల చెత్త తొలగించాల్సి ఉందని సీఎం తెలిపారు. జీరో గార్బేజ్ లక్ష్యాన్ని చేరుకునే వరకు అధికారులను వెంటాడతానన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు అమలు చేద్దామన్నారు. ఏటా అక్టోబరు 2 తేదీన నెట్‌జీరో, స్వచ్ఛతపై పనిచేసినవ్యక్తులు, సంస్థలకు అవార్డులు ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం స్వచ్ఛతా వారియర్లు, ఎన్జీవో సంస్థలకు స్వచ్ఛాంధ్ర-2026 అవార్డులను ముఖ్యమంత్రి ప్రదానం చేశారు.స్వచ్ఛ కాలనీలు, అసోసియేషన్లు, సంస్థలకు ఈ అవార్డులు దక్కాయి. నెట్‌జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ, ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో చెత్త సమస్య పరిష్కారానికి సీఎం శాశ్వత ప్రణాళిక రూపొందించారని మంత్రి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి స్వచ్ఛాంధ్ర అవార్డు గ్రహీతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.వేతన సవరణ కమిషన్ కాలపరిమితిని ఆరు నెలలకు కుదించాలని బహుజన్ టీచర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతి రామారావు, చిట్టేటి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 11వ పీఆర్‌సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయ్యిందన్నారు. అందువల్ల ఆరు నెలల్లో కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసియా క్రీడలు 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించి, మరోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది.

స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకునేలా సహకరించాలని సూచించారు. నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలింగ్ సందర్భంగా ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్నింటిలోనూ విఫలమై సజావుగా స్థానిక ఎన్నికలు జరిగితే వైఎస్సార్‌సీపీని ఎదుర్కోలేమన్న కారణంతో పోలీసులను, అధికారులను ఉపయోగించి అక్రమ కేసులు, వేధింపుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసినా ధీటుగా ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని లీగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట న్యాయవాదులను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా సెంట్రల్ ఆఫీస్‌లో లీగల్ వార్‌రూమ్ తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. లీగల్ సెల్ నాయకులు టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలని, యువ న్యాయవాదులతో పాటు పార్టీ పట్ల సానుభూతి కలిగిన అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసేలా అవసరమైన న్యాయ సహకారం అందించాలని కోరారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓసీలు, పోలీస్ క్లియరెన్స్ తదితర పత్రాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లీగల్ సెల్ ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా స్థాయి లీగల్ నాయకులు పూర్తి సమయం కేటాయించి పార్టీ అభ్యర్థులకు బ్యాక్‌బోన్‌గా నిలవాలని కోరారు. నియోజకవర్గ స్థాయి లీగల్ సెల్ అధ్యక్షులు పార్టీ ఇన్‌చార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు.వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికలు, ఉప ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అందించిన సహకారాన్ని అభినందించారు. నామినేషన్లకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు ముందుగానే సిద్ధం చేయించడం, నామినేషన్లు సక్రమంగా దాఖలు చేయించడం, ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమస్యలను రిటర్నింగ్ అధికారుల నుంచి రాష్ట్ర లీగల్ సెల్ వరకు వెంటనే తీసుకెళ్లేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నియోజకవర్గాలు, ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, ఎన్నికల ప్రక్రియ సాఫీగా జరిగేలా లీగల్ సెల్ ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని కోరారు.

స్థానిక ఎన్నికలపై జనసేన స్పీడప్.. త్వరలో కొత్త కమిటీల ప్రకటన

వ్యూహాలపై ఆయన నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలాబలాలు, గతంలో సాధించిన ప్రాతినిధ్యం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలోని ప్రస్తుతం పనిచేస్తున్న పాత కమిటీలన్నింటినీ తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తూ, నూతన ఉత్తర్వులు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకులకు ప్రాధాన్యం ఇస్తూ త్వరలోనే కొత్త కమిటీలను పునర్వ్యవస్థీకరించి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. పార్టీ యంత్రాంగానికి సరికొత్త పునాది వేసేందుకే ఈ సమూల ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది వ్యూహం, పొత్తుల నిష్పత్తిపై ముందస్తు నిర్ణయాలు తీసుకోకుండా, ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో పార్టీ కిందటి బలం ఎంత ఉందనేది సంపూర్ణంగా తెలుసుకున్నాకే అడుగులు వేయాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా పూర్తి సమాచారం, ప్రజాభిప్రాయం, నాయకుల పనితీరు ఆధారంగా నివేదికలు సిద్ధం చేసిన తరువాతే అభ్యర్థుల ఎంపిక మరియు ఎన్నికల ప్రచారంపై స్పష్టమైన తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.తిరుపతి జిల్లా శ్రీసిటీలో జరిగిన ప్రమాద ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. పరిశ్రమలో బాయిలర్ పేలి నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పవన్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔషధాలు తయారు చేసే ఈ పరిశ్రమలో బాయిలర్ పేలడంతో విధుల్లో ఉన్న నలుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు గాయపడినట్లు డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు.గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితిపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే శ్రీ సిటీ పరిధిలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, రాయన భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్, ఎంపీ మిథున్‌రెడ్డి, పూనూరి గౌతమ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..‘అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ. ‘జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి. వారిద్దరి పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం. ఈ మహనీయుల జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను’ అని పోస్టు చేశారు.‘జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం.

రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది

ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు.అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న ‘ఫ్యూచర్ సిటీ’ ప్రాజెక్టును ఆయన ‘ఫ్యూచర్ లేని సిటీ’గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ అభద్రత, సాగునీటి ఎద్దడిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాత రోజులు తెస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, నిజంగానే ఆనాటి అంధకారపు కరెంట్ కోతల రోజులను తిరిగితీసుకొచ్చారని ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఎద్దేవా చేశారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం దేవుడెరుగు, కనీసం 6 గంటలు కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు.కరెంట్ కోతలకు ‘ఎల్ నినో’ ప్రభావమే కారణమని నెపం నెట్టి ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తోందని, కానీ నీళ్లు, కరెంట్ లేక పంటలు ఎండిపోతుంటే రైతన్నల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పంట పొలాలు ఎండిపోవడంతో కడుపు మండిన మెదక్ జిల్లా రామాయంపేట రైతులు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. “పరిపాలన అంటే మైకుల ముందు నిలబడి ఉపన్యాసాలు దంచడం కాదు.. సంక్షోభంలో ఉన్న అన్నదాతకు అండగా నిలవడం” అని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సూచించారు. సకాలంలో సాగునీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి రైతుల బతుకులను నిలబెట్టడమే ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని, ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు.

సీనియర్ల వల్ల జూనియర్లకు అసౌకర్యం కలిగినా ర్యాగింగ్ కిందే లెక్క!

ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కఠినం

సీనియర్ విద్యార్థులు బాధ్యతాయుతంగా మెలగాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్











కర్నూలు (ప్రతినిధి, అక్టోబర్ 03, (సీమకిరణం న్యూస్): ర్యాగింగ్ అంటే కేవలం భౌతికంగా ఇబ్బంది పెట్టడం మాత్రమే కాదని, సీనియర్ విద్యార్థుల వల్ల జూనియర్ విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురైనా అది ర్యాగింగ్ కిందికే వస్తుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు. ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కఠినంగా ఉన్నాయని, సీనియర్ విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో మెడిసిన్ ఫస్ట్ ఇయర్, సీనియర్ విద్యార్థులకు నిర్వహించిన ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటరాక్షన్ పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందని, ప్రజలు వైద్యులను ఆదర్శంగా చూస్తారని పేర్కొన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చే వైద్య విద్యలో ఉంటూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. వైద్యులు, పోలీసులు ప్రజల కష్టాలు, బాధలను నిత్యం చూస్తుంటారని, అదే విధంగా సీనియర్ వైద్య విద్యార్థులు కూడా జూనియర్లతో స్నేహభావం, సోదరభావంతో మెలిగి వారికి అండగా నిలవాలని సూచించారు. రాష్ట్రంలో కర్నూలు మెడికల్ కాలేజీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ జరిగే ప్రతి చిన్న విషయం కూడా విస్తృత ప్రచారంలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ర్యాగింగ్‌కు సంబంధించి చిన్న సంఘటన జరిగినా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, హాస్టల్ వార్డెన్ లేదా కాలేజీ ప్రిన్సిపల్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్కడికక్కడే సమస్యను గుర్తించి తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదే సమయంలో అనవసర ఆందోళనకు గురై, జరగని విషయాలను ఊహించుకోవడం లేదా ఇతరులు చెప్పారని నిర్ధారణ లేకుండా ఉన్నతస్థాయిలో ఫిర్యాదులు చేయడం సరికాదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఫిర్యాదుల వెనుక వాస్తవాలు, ర్యాగింగ్ జరిగిందా లేదా అనే అంశాలు పరిశీలనలో వెళ్లడయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో ర్యాగింగ్ ఫిర్యాదుల నేపథ్యంలో విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోయే పరిస్థితులు ఏర్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు 'బడ్డీ సిస్టమ్' ఏర్పాటు చేయాలని కాలేజీ యాజమాన్యానికి సూచించారు. ఇద్దరు విద్యార్థులను జంటగా ఉంచడం ద్వారా పరస్పర అవగాహన, పర్యవేక్షణ పెరుగుతాయని, సమస్యలు ఎదురైనప్పుడు ముందుగా స్నేహితులతో పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించవచ్చన్నారు.

చట్టాలు, శిక్షలపై అవగాహన అవసరం

అడిషనల్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు.వి. లక్ష్మి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, వివిధ సెక్షన్లు, శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. ఎంతో కష్టపడి సాధించిన మెడికల్ సీటును సద్వినియోగం చేసుకుని విద్యను విజయవంతంగా పూర్తి చేసి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అడిషనల్ డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీకి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని, ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థుల కోసం హాస్టల్‌లో ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు చేశామని, రాత్రి వేళల్లోనూ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి సిబ్బందికి విధులు కేటాయించి విద్యార్థుల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ రీడ్రెస్సల్ కమిటీ సభ్యులు ఎం. నారాయణరెడ్డి, అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ శ్రీరాములు, ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి

అనధికార వైద్య సేవలపై జిల్లా వైద్యాధికారి హెచ్చరిక

అర్హత లేకుండా వైద్యం చేయొద్దు.

ఆసుపత్రుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు







ప్యాపిలి అక్టోబర్ 03 (సీమ కిరణం న్యూస్) : అర్హత, అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి హెచ్చరించారు. జిల్లా వైద్య అధికారి శారదా బాయి ఆదేశాల మేరకు స్థానిక పీహెచ్సీలో ఆర్ఎంపీ, పీఎంపీలతో జిల్లా నోడల్ అధికారి సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రథమ చికిత్స కేంద్రంలోని పరిశీలించారు. అనధికార క్లినిక్‌లు, ఆసుపత్రుల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత కలిగిన వైద్యులు మాత్రమే నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్‌లు నిర్వహించడం, వైద్య అర్హత లేని వారు వైద్యులుగా చలామణి కావడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.

అనుమతులు తప్పనిసరి

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిబంధనల ప్రకారం అవసరమైన అర్హత పత్రాలు, మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్, సంబంధిత అనుమతులు పొందిన తర్వాతే వైద్య సంస్థలను నిర్వహించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు, క్లినిక్‌లు లేదా నర్సింగ్ హోమ్‌ల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయకూడదని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బోర్డులు ఉంటే వాటిని నిబంధనలకు అనుగుణంగా మార్చుకోవాలని ఆదేశించారు.

బెడ్స్, సెలైన్, ఇంజెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

అనుమతులు, అర్హతలు లేని వ్యక్తులు వైద్య చికిత్సలు అందించడం, రోగులకు సెలైన్‌లు, ఇంజెక్షన్లు వేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ఉల్లంఘనల వల్ల రోగులకు నష్టం జరిగితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన బాధ్యతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మళ్లీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గతంలోనూ ఇలాంటి ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఉల్లంఘనలు పునరావృతమవుతున్నాయని సమావేశంలో ప్రస్తావించారు. తొలుత నోటీసులు జారీ చేసి, సంబంధిత శాఖల అధికారులు, పోలీసుల సమన్వయంతో తనిఖీలు నిర్వహించిన అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, వైద్య రంగానికి సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించి అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాహుల్, డివ్యూటీ ఆరోగ్య విద్యా బోధకుడు రాఘవేంద్ర గౌడ్, మనోహర్ రెడ్డి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాదీలకు బిగ్ అలర్ట్.. ఈ ప్రాంతాల్లో రాబోయే 36 గంటల పాటు తాగునీటి సరఫరా బంద్!



నగరవాసులకు హైదరాబాద్ జలమండలి బోర్డు కీలక సూచనలు జారీ చేసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రాబోయే 36 గంటల పాటు తాగునీటి సరఫరా నిలిచిపోనుందని ప్రకటించింది. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు (ఖణఔఘా) ఫేజ్-×× పరిధిలో అత్యవసర మరమ్మతు పనులు చేపట్టనుండటంతో ఈ అంతరాయం కలగనుందని స్పష్టం చేసింది. కాబట్టి ఏఏ ప్రాంతాల్లో నీటికి అంతరాయం ఏర్పడనుందో ఇక్కడ తెలుసుకోండి. హైదరాబాద్ వాసులకు జలమండలి బోర్డు కీలక సూచనలు జారీ చేసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రాబోయే 36 గంటల పాటు తాగునీటి అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఫేజ్--××లో భాగంగా నాసర్లపల్లి నుంచి గోడకొండ్ల వరకు ఉన్న 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌పై దెబ్బతిన్న ఎంఎస్ ఎయిర్ టీస్, వాల్వుల మార్పిడితో పాటు, స్పర్ పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీ నివారణ పనులను అధికారులు చేపట్టనున్నారు. ఈ పనులు 05.10.2026, సోమవారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమై, 06.10.2026 మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ 36 గంటల వ్యవధిలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడం లేదా పాక్షికంగా రావడం, మరికొన్ని చోట్ల తక్కువ సరఫరా జరిగే అవకాశం ఉందని తెలిపారు.

నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

ముఖ్యంగా నగరంలోని ఆదిబట్ల, కమ్మగూడ, గుర్రంగూడ, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, అల్కాపురి, బీరప్పగడ్డ, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకట్‌రెడ్డి నగర్, ఉప్పల్, నాచారం, హెచ్ఎంటీ నగర్, తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట్, హస్మత్‌పేట్, ప్రకాశ్‌నగర్, మేకలమండి, భోలక్‌పూర్ , పద్మారావునగర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే బేగంపేట్, సౌత్ సెంట్రల్ రైల్వే, ఎంఈఎస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, లాలాగూడ, అడ్డగుట్ట, పట్టిగడ్డ, నల్లగుట్ట, గౌతమ్‌నగర్, ఫిరోజ్‌గూడ, బన్సీలాల్‌పేట్, రాంగోపాల్‌పేట్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ, వైశాలీనగర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్, ఏఆర్‌సీఐ, బాలాపూర్, మైసారం, బార్క్స్, ఎన్‌పీఏ, శంషాబాద్, మధుబన్, ప్రశాసన్‌నగర్‌లో కూడా నీటి సరఫరా ఆగిపోతుందని ప్రకటించారు. కాబట్టి.. మరమ్మతులు పూర్తయి.. నీటి సరఫరా యథావిధిగా కొనసాగేంత వరకు ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

డోన్ బీసీ బాలికల గురుకులంలో

స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో

పలు సామాజిక అంశాలపై

అవగాహన సదస్సు కార్యక్రమం







డోన్ టౌన్, అక్టోబర్ 03,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకులంలో 'స్ఫూర్తి సేవా సమితి' ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్ సంగీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పర్యావరణవేత్త డా. భాస్కర్ నాయుడు, ఎన్నారై వైద్యురాలు డా. మాధవి లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రకృతితో మమేకమై జీవించడం, యోగా, ధ్యానం, మొక్కలు నాటడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన కర్నూలు బ్లడ్ బ్యాంక్ యాజమాన్యానికి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో పీడీ మోహన్ గౌడ్, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, మోహన్ రెడ్డి, అంబులెన్స్ శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్య భవిష్యత్


అంగన్వాడీల్లో మెనూ ప్రకారం భోజనం.. పిల్లల ఎత్తు, బరువుపై ప్రత్యేక శ్రద్ధ





డోన్ టౌన్, అక్టోబర్ 03,(సీమ కిరణం న్యూస్): 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డోన్ సీడీపీఓ శంషాద్ బేగం తెలిపారు. ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, పరిశుభ్రమైన ఆహారం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ తాజా, పోషక విలువలున్న భోజనం అందించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మెనూ చార్ట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసి, దాని ప్రకారం పిల్లలకు ఆహారం అందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సమాజ భాగస్వామ్యంతో పోషణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వారి ఎత్తు, బరువులను కచ్చితంగా కొలిచి నమోదు చేయాలని తెలిపారు. పిల్లల పోషక స్థితి, పోషణ శక్తి గురించి తల్లిదండ్రులకు వివరించి, అవసరమైన సూచనలు అందించాలన్నారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పోషణ కార్యక్రమాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు అంగన్వాడీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా చిన్నారులకు మెరుగైన పోషణ అందించవచ్చని సీడీపీఓ శంషాద్ బేగం పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలకు పోషకాహారం కీలకమని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారమేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు సుమలత, మల్లిక, శ్రీలత, విజయలక్ష్మి, ఫాతిమా, హేమలత, రాజేశ్వరి, హుస్సేన్ బి, సుజాత, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది మధుసూదన్, అమర్ పాల్గొన్నారు.

డోన్, బేతంచెర్ల, ప్యాపిలి లను కరువు మండలాలుగా ప్రకటన



డోన్ టౌన్, అక్టోబర్ 03,(సీమ కిరణం న్యూస్): డోన్ నియోజకవర్గంలోని డోన్, బేతంచర్ల, ప్యాపిలి మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం స్థానిక రైతులకు పెద్ద ఊరటనిచ్చే . కరువు మండలాల ప్రకటన వల్ల ఈ మూడు మండలాల రైతులకు సుమారు రూ.220 కోట్ల మేర పంట బీమా (ఇన్సూరెన్స్) పరిహారం అందే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ఏ డి ఎం సునీత ఏవో శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ పరిహారం రైతులకు వీలైనంత త్వరగా మరియు సకాలంలో అందేలా అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కరువు పరిస్థితుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడానికి మరియు వారి సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

వైయస్సార్ పార్టీ నుండి 50 కుటుంబాలు టిడిపిలోకి చేరిక





డోన్ టౌన్, అక్టోబర్ 03,(సీమ కిరణం న్యూస్): డోన్ మండలంలో తెలుగుదేశం పార్టీ టిడిపి బలోపేతానికి మరో కీలక అడుగు పడింది. వైఎస్సార్‌సీపీ కి గట్టి ఎదురుదెబ్బ తగులుతూ, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో రెండు గ్రామాల నుండి సుమారు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి చనుగొండ్ల గ్రామం మాజీ సర్పంచ్ దేవేంద్ర తో పాటు సుమారు 40 కుటుంబాలు టీడీపీ వైపు మొగ్గు చూపాయి. ఇంద్రంపల్లె గ్రామం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి పార్టీలో చేరాయి.నూతన సభ్యులకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం కుటుంబంలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో గట్టి నమ్మకాన్ని పెంచాయి.ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుండటంతో, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీలోకి వస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో చేరికలు మరింత పెరుగుతాయి పార్టీలో చేరిన కుటుంబాలు టీడీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

పల్లీలు తింటే మతిమరుపు కూడా తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు,వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగాఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం.అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

ఇన్ఫో(గ్రాఫిక్‌(ప్రొటీన్ల నిధులు

నాణ్యమైన ప్రోటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

గుండెకు అండగా

పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.

అల్జీమర్స్‌నూ తగ్గించగలవు

పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెస-వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

చర్మానికీ మేలు

పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.మంచి చిరుతిండి పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర%ౕ% ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్న సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

ఏఐని నమ్ముకుంటే మన తెలివి తెల్లారిపోయినట్టే



చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అంతటా పోటీ వాతావరణమే. ఈ పోటీ ఇప్పటివరకు మనుషుల మధ్యే! కానీ, భవిష్యత్తులో మన పోటీదారు ఎవరో తెలుసా? ఇప్పుడు మనం వాడేందుకు ఎంతగానో ఇష్టపడే ఏఐ. అవును.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మన తెలివిని తెల్లారిపోయేలా చేస్తున్నది. మనల్ని బద్ధకస్తుల్ని చేసేస్తున్నది. ఎంతలా అంటే.. మన గురించి మనం చెప్పుకోవడం మానేసి.. ఏఐని చెప్పమనే స్థితికి వచ్చేశాం. అందుకే.. తాజాగా కొన్ని కంపెనీలు ఓ ట్విస్ట్ ఇస్తూ ప్రకటనలు జారీ చేశాయి. ఏఐతో క్రియేట్ చేసిన రెజ్యూమెలను నమ్మేంత పిచ్చోళ్లం కాదంటున్నాయి.అలా జెనరేట్ చేస్తే రిజెక్ట్ చేస్తామని కుండబద్దలు కొడుతున్నాయి. ఎందుకిలా అంటే.. "టెల్ అజ్ అబౌట్ యువర్ సెల్ఫ్?' అని అడిగితే.. మీరు చెబుతారా? ఏఐ వచ్చి చెబుతుందా?' అని అభ్యర్థుల్ని ప్రశ్నిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్.. లాంటి రంగాల్లో ఈ రకమైన ఏఐ రెజ్యూమెల వడపోత పక్కాగా అమలు చేస్తున్నాయి కంపెనీలు.తమ స్కిల్స్‌ని అభ్యర్థులు స్వయంగా రాసినట్టుగా అనిపిస్తే మాత్రమే ఆ రెజ్యూమెలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏఐ టూల్స్‌తో డెవలప్ చేసినవి బుట్టదాఖలు చేస్తున్నాయి. కొన్ని సర్వేల ప్రకారం ఏఐ టూల్స్ వాడి రెజ్యూమెలు రాస్తున్నవారి శాతం పెరుగుతున్నదట. అమెరికాలో 28 శాతం మంది ఏఐని విరివిగా వాడుతున్నారట. జెనరేషన్ 'జెడ్' ఏఐ టూల్స్ వాడకంలో ముందు వరుసలో నిలుస్తున్నది.ఈ నేపథ్యంలో వ్యక్తిగత విషయాలను వెల్లడించడానికి కూడా ఏఐపై ఆధారపడుతున్న వాళ్లలో ఏపాటి స్కిల్స్ ఉంటాయో అన్న అనుమానం కొద్దీ.. కంపెనీలు కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఏది ఏమైనా.. కెరీర్‌కి కీలకమైన రెజ్యూమెను క్రియేట్ చేయడంలో ఏఐ సాయం తీసుకున్నప్పటికీ చివరగా.. మీరే క్షుణ్నంగా రీరైట్ చేసుకుని స్పష్టంగా, సెన్సిబుల్‌గా ఉండేలా జాగ్రత్తపడటం అవసరం!

ప్యాకెట్ పాలను ఎక్కువ సేపు మరిగిస్తే జరిగేది ఇదే



ఇంటర్నెట్ డెస్క్: పాలను చాలా మంది ఇష్టంగా తాగుతారు. ఒకప్పుడు నేరుగా గెదేలు, ఆవులు ఉన్న వారింటికి వెళ్లి పాలు తెచ్చుకునే వారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గ్రామాల్లోకి సైతం పాల ప్యాకెట్లు వచ్చాయి. ఇక పట్టణాలు, నగరాల విషయానికి వస్తే చెప్పనవసరం లేదు. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ప్యాకెట్ పాలు పటిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి ప్యాకెట్ పాలను ఎంత సేపు మరిగించాలో మీకు తెలుసా. ఎక్కువ సేపు మరిగిస్తే జరిగే అనర్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

పాలలో అనేక పోషకాలు..

పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని మనకు తెలుసు. ఇందులో ఉండే క్యాల్షియం మన ఎముకలను దృఢంగా చేస్తుంది. అందుకే చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రతిరోజూ ఒక గ్లాసు చొప్పున కుటుంబసభ్యులు ఇస్తుంటారు. దీంట్లో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ప్యాకెట్ పాలు వాడే వారు వాటిని ఎక్కువ సేపు మరిగించకూడదని డైటీషియన్లు చెప్తున్నారు. అలా మరిగించడం వల్ల వాటిలోని పోషకాలు, విటమిన్లు నశిస్తాయని చెప్తున్నారు.

ఎక్కువ సేపు మరిగిస్తే ఏం జరుగుతుంది?

పాలను ప్యాక్ చేయడానికి ముందు పాశ్చరైజ్ చేస్తారు. అంటే 71డిగ్రీల సెల్సియస్ వద్ద వాటిని వేడి చేసి మళ్లీ సున్నా డిగ్రీల వద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత వాటిని ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు. దీని వల్ల వివిధ రకాల అనారోగ్యాలు, వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా చనిపోతుంది. ఈ విధానంలో మైక్రో ఆర్గానిజంల సంఖ్య గణనీయంగా తగ్గించి పాలను వాడుకునేందుకు అనువుగా మారుస్తారు. ఇలాంటి పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్లు 71డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేసి చల్లబరిచిన పాలను మళ్లీ మనం అతిగా వేడి చేస్తే అందులోని పోషక విలువలు దెబ్బతింటాయని నిపుణులు చెప్తున్నారు.

ఐదు నిమిషాలకు మించి వద్దు..

అందుకే ప్యాకెట్ పాలను వాడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాలు పొయ్యి మీద పెట్టి ఇతరత్రా పనులు చేయవద్దు. అక్కడే ఉండి ఐదు నిమిషాలపాటు వేడి చేస్తే సరిపోతుంది. ఐదు నిమిషాలకు మించి వాటిని వేడి చేయవద్దు. అంతేకాకుండా ఏ రోజు ప్యాకెట్ పాలను ఆ రోజే వాడుకోవడం మంచిది.

గతంలో పేర్లు మార్చుకున్న దేశాలివే



ఇండియా పేరు మారబోతున్నదా? మన దేశాన్ని కేవలం భారత్ అని మాత్రమే పిలవాలా? ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఊహాగానాలు దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అసలు ఒక దేశం పేరును అంత సులువుగా మార్చేయొచ్చా? గతంలో ఏ దేశాలైనా తమ పేర్లను మార్చుకున్నాయా? వంటి వివరాలను ఇప్పుడు చూద్దాం..

తుర్కియే

ఈమధ్యకాలంలో పేరు మార్చుకున్న దేశం తుర్కియే. 2022లో ఐక్యరాజ్యసమితి ఆమోదంతో టర్కీ అని ఉన్న తమ దేశం పేరును తుర్కియేగా మార్చుకుంది. ఇలా పేరు మార్చుకోవడం వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. టర్కీ అంటే ఫెయిల్యూర్, మూరు?డు, సిల్లీఫెలో అని ఇంగ్లిష్‌లో అర్థం వస్తుంది. దీంతో తక్కువ చేసేలా ఉన్న పేరును మార్చుకోవాలని భావించారు. దీంతో తుర్కుల సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికత, విలువలకు అద్దంపట్టేలా ఉన్న తుర్కియే పేరును ఖరారు చేసుకున్నారు.

శ్రీలంక

మన పొరుగున ఉన్న శ్రీలంక దేశానికి కూడా గతంలో చాలా పేర్లు ఉండేవి. విజయ అనే రాజు పాలించినప్పుడు ఆ దేశాన్ని తంబపన్నీ అని పిలిచేవారు. దీన్నే రామాయణంలో లంక అని పేర్కొన్నారు. తమిళులు ఈలం అని పిలిచేవారు. ఇలా ఎన్ని పేర్లు ఉన్నప్పటికీ క్రీ.శ.993 తర్వాత కోలా వంశస్థుల పాలనలో ముమ్మిడి కోలమండలంగా ప్రాచుర్యం పొందింది. గ్రీక్ భౌగోళిక శాస్త్రవేత్తలు టాప్రోబానా అని.. పర్షియన్లు, అరబ్‌లు సారాందాబ్ అని పిలిచేవారు. అయితే 1505లో పోర్చుగీస్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం వాళ్లు సీలోన్ అని పేరు పెట్టారు. ఆ తర్వాత బ్రిటీషర్స్ కూడా అదే పేరును కంటిన్యూ చేశారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుంచి బయటపడిన తర్వాత 1972లో సీలోన్ అనే పేరును శ్రీలంకగా మార్చుకున్నారు.

మయన్మార్‌జి

మన దేశానికి పక్కనే ఉన్న మయన్మార్‌ను గతంలో బర్మా అని పిలిచేవారు. ఇక్కడి బర్మన్ ప్రజలు మాట్లాడే భాషను బర్మీస్/మైన్మ/బామ అని అంటారు. దీంతో ఆ దేశాన్ని బర్మా అని పిలిచేవారు. అయితే ప్రజాస్వామ్య పాలనను అణిచివేసిన అనంతరం ఒక ఏడాది తర్వాత అంటే.. 1989లో మిలటరీ లీడర్లు హఠాత్తుగా బర్మా పేరును మయన్మార్‌గా మార్చేశారు.

చెకియాజి

చెకియా కంటే చెక్ రిపబ్లిక్ అంటేనే చాలామందికి తెలుసు. ఈ దేశాన్ని మొదట్లో బోహెమియా అని పిలిచేవారు. ఈ దేశానికి అప్పట్లో స్లావిక్ తెగ నాయకుడు చెక్ వచ్చి స్థిరపడ్డారు. ఈ తెగ వాళ్లు మాట్లాడే భాషను కూడా చెక్ అనే పిలిచేవారు. అయితే 1918లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

అనంత వ్రతం.. అద్భుత ఫలప్రదం



అనంతుడిపై అత్యంత సుందరంగా పవళించి.. అనంత విశ్వాలనూ కాపుకాసే దేవుడు అనంత పద్మనాభుడు. స్వామి రూపంలో స్థితి మాత్రమే గోచరించదు. సృష్టికర్తతోపాటు, లయకారుడి తత్వాలూ స్వామి చిత్తరువులో దర్శనమిస్తాయి. అంటే సృష్టి, స్థితి, లయ తత్వాలకు ప్రతిబింబం స్వామి. పన్నగ శయనుడికి కావేరీ తీరం అచ్చొచ్చిందేమో! ఈ నదీమతల్లి తటిపై ఆది (శ్రీరంగపట్నం), మధ్య (శివసముద్రం), అంత్య (శ్రీరంగం) రంగాల్లో కొలువుదీరి భక్తుల హృదయాంతరంగాల్లో నయన మనోహరుడిగా పేరొందాడు.కావేటి రంగడు మన తెలుగు రాష్ట్రాల్లో రంగనాథుడిగా పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో వెలిసి నిత్యపూజలు అందుకుంటున్నాడు. ఆ స్వామి సేవలో తరించే అవకాశం కల్పిస్తుంది 'అనంత పద్మనాభ వ్రతం'. భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. కష్టాలు తీరిపోవాలని, కోరికలు నెరవేరాలని ఈ వ్రతం నిర్వహిస్తారు. అరణ్యవాసంలో ఉన్న పాండవులు.. శ్రీకృష్ణుని సలహా మేరకు అనంత పద్మనాభ వ్రతం చేశారని పురాణ కథనం. ఆధ్యాత్మిక సాధనకు, ధర్మకామ్య సిద్ధికి అనంత వ్రతం ఉత్తమ సాధనంగా చెబుతారు.పద్మనాభుడి అర్చనలో మహావిష్ణువు పానుపు అయిన అనంతుడిని ఆరాధిస్తారు. వ్రతం విధివిధానాలు భవిష్యోత్తర పురాణంలో వివరించారు. పిండితోగానీ, దర్భలతోగానీ ఏడు పడగల సర్పాన్ని తయారుచేసి అష్టదళ పద్మమంటపంపై గానీ, కలశంపై గానీ అనంతస్వామిని ప్రతిష్ఠించి షోడశోపచార పూజలు నిర్వర్తిస్తారు. కలశంలో పవిత్ర జలాలలో యమునా నదిని ఆవాహన చేసి వ్రతం కొనసాగిస్తారు. పూజలో భాగంగా 14 ముడులు కలిగిన ఎర్రని తోరాలను స్వామి దగ్గర ఉంచుతారు. తోరాలలోని 14 ముడులు ఒక్కో దేవతకు సంకేతంగా చెబుతారు.దిక్పాలకులు, రవి, వరుణుడు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, యముడు, బ్రహ్మ, చంద్రుడు, జీవుడు, శివుడు, వాయువు, అశ్విని దేవతల సాక్షిగా వ్రతాన్ని ఆచరిస్తున్నామని ఈ ముడుల ద్వారా తెలియజేస్తారు. వ్రత పరిసమాప్తి తర్వాత వాటిని దంపతులు తమ చేతులకు ధరిస్తారు. ఈ వ్రతాన్ని పాలీ చతుర్దశి వ్రతం అనీ, కదళీ వ్రతం అనీ పిలుస్తారు. ఒకసారి వ్రత దీక్షను స్వీకరించిన దంపతులు ఏటా తప్పకుండా ఆచరించాల్సి ఉంటుంది. కుదరని పక్షంలో ఎవరైనా వ్రతంలో ఉంచిన తోరాలనైనా తప్పనిసరిగా ధరించాలని పెద్దలు చెబుతారు. పౌర్ణమితో కూడుకున్న చతుర్దశి అయితే అనంత వ్రతానికి మరింత శ్రేష్ఠమని పెద్దల మాట.

డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్స్



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం ఘటనపై స్పందించిన ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లపై హత్యాయత్నం ఎందుకు జరగడం లేదని ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అయితే ఆదివారం ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ వెలుపల కాల్పులు జరగడంతో రెండో హత్యాయత్నంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎఫ్‌బీఐ పేర్కొంది. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్, పలు ఏజెన్సీలు ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిపాయి.డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన ఘోరమైన దాడి తర్వాత ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆశ్చర్యకరమైన రియాక్షన్ ఇచ్చారు. డొనాల్డ్ ట్రంప్‌పై పదే పదే దాడి జరుగుతుండగా, కమలా హారిస్, జో బిడెన్‌పై దాడి చేయడానికి ఎవరూ ప్రయత్నించడం లేదని మస్క్ అన్నారు. మస్క్ ఈ వ్యాఖ్యపై వివాదం రేగుతోంది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్నారని అనేక కామెంట్లు వస్తున్నాయి. ట్రంప్ విషయంలో మస్క్ తరచుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారని అంటున్నారు. మస్క్ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. దీనిపై పలువురు ట్రంప్ మద్దతుదారులు ఆయనకు అనుకూలంగా పోస్ట్‌లు చేస్తుండగా, మరికొంత మంది మాత్రం విమర్శిస్తున్నారు.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్, ట్రంప్ బయలుదేరే ప్రాంతానికి చాలా దగ్గరగా పొదల్లో అధికారులు 47 రైఫిల్‌ను కూడా కనుగొన్నారని చెప్పారు. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ గోల్ఫ్ కోర్స్‌లో కాల్పులు జరిగాయి. అక్కడి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం పొదల్లో %ూఖ%-47 కనుగొనబడిందని పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో ఎన్నికల ర్యాలీలో కాల్పులు జరిపిన రెండు నెలల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ హత్యాయత్నం జరిగింది. అప్పుడు ట్రంప్ కుడి చెవికి స్వల్ప గాయమైంది. దాడి చేసిన వ్యక్తిని భద్రతా సిబ్బంది వెంటనే కాల్చిచంపారు.

రియాక్షన్స్‌జి

అయితే ఇప్పుడు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అనుమానిత దాడి చేసిన వ్యక్తిని ర్యాన్ రూత్‌గా గుర్తించారు. షూటింగ్ తర్వాత ర్యాన్ రూత్ పొదల్లో దాక్కున్నాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరపడంతో అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం అనుమానిత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, డెమొక్రాటిక్ ప్రత్యర్థి వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ కూడా స్పందించారు. ఇద్దరికీ ఈ అంశం గురించి వివరించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ఆ క్రమంలో మన దేశంలో ఎలాంటి రాజకీయ హింస లేదా హింసకు ఆస్కారం లేదని పేర్కొన్నారు. ట్రంప్ క్షేమంగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

డొనాల్డ్ ట్రంప్‌పై మళ్లీ కాల్పులు ఆయన స్పందన ఇదే



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై ఇటీవల ఫిలిడెల్ఫియాలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనను మరచిపోకముందే మరో హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఫ్లోరిడాలోని వెస్ట్ ఫామ్ బీచ్ ప్రాంతంలో ఉన్న ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్ సమీపంలో కాల్పుల ఘటన సంచలనం సృష్టించింది.

ఘటనపైజి

ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలు) ఈ కాల్పులు జరిగినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ విభాగం తెలిపింది. అయితే, ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొనే ఈ కాల్పులు జరిగాయా.. లేదా.. అన్నదానిపై స్పష్టత లేదని పేర్కొంది. మరోవైపు ట్రంప్ ప్రచార బృందం కూడా కాల్పుల ఘటనపై ప్రకటన చేసింది. "ట్రంప్ సురక్షితంగానే ఉన్నారు. ఇంతకుమించి ఇప్పుడేం చెప్పలేం" అని ప్రచారం బృందం అధికారిక ప్రతినిధి స్టీవెన్ వెల్లడించారు.ఈ ఘటనపై స్పందించిన ట్రంప్ తాను క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. తన చుట్టూ తుపాకీ శబ్దాలు వినిపించాయన్నారు. కానీ ఎన్నికల ప్రచారం నుంచి తనను ఎవరూ ఆపలేరని అన్నారు. ఎప్పటికీ లొంగిపోనని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే జులైలో జరిగిన కాల్పుల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ జరగడం చర్చనీయాంశంగా మారింది. గోల్ఫ్ క్లబ్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అతని పేరు ర్యాన్ వెస్లీ రోత్ అని, ఘటనా స్థలంలో పొదల్లో ఏకే 47 దొరికిందన్నారు. అదే సమయంలో సీక్రెట్ సర్వీస్ కూడా ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించింది.ఈ కేసుకు సంబంధించిన సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో పేలిన బుల్లెట్లు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ కోర్స్‌లో సీక్రెట్ సర్వీస్ అనుమానాస్పద వ్యక్తిని గుర్తించినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దీని తర్వాత ఏజెంట్లు అక్కడి తుపాకీ బారెల్‌ను పోలి ఉండటం చూసి, వారు కాల్పులు జరిపారు.


హింసకు తావు లేద

అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి కమలా హారిస్ కూడా ఈ ఘటనను ఖండించారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఉన్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ దగ్గర కాల్పులు జరిగినట్లు నాకు సమాచారం అందిందని ఆమె అన్నారు."హింసకు అమెరికాలో చోటు లేదు. ట్రంప్ సురక్షితంగా ఉన్నారని తెలిసి సంతోషంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లకు తెలియజేశామని వైట్‌హౌస్ తెలిపింది.


ట్రంప్ టార్గెట్

అంతకుముందు జులై 14న పెన్సిల్వేనియాలో ట్రంప్ ర్యాలీ సందర్భంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. దాడి చేసిన వ్యక్తిని 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. అతను దాడి జరిగిన కొద్దిసేపటికే సీక్రెట్ సర్వీస్ స్నిపర్‌లచే చంపబడ్డాడు. దాడి నుంచి ట్రంప్ తృటిలో తప్పించుకోగా, చెవికి బుల్లెట్ గాయం తగిలింది.

మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా



కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పు ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సిండ్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో



వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్ 1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా 1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

2. మెంబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

3. ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

4. ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

5. అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

6. ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

అందుబాటులోని చికిత్సలు..

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com